క్లుప్తంగా

సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శుల ఎన్నిక

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల, ఎలికట్టె, సుంకెనెపల్లి గ్రామాల సీపీఎం గ్రామశాఖ కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించినట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరుమడ్ల గ్రామశాఖ కార్యదర్శిగా బెలిజ మల్లయ్య, ఎలికట్టె గ్రామశాఖ కార్యదర్శిగా గోపగోని వెంకన్న, సహాయ కార్యదర్శిగా పెర్క శంకరయ్య, సుంకెనెపల్లి గ్రామ కార్యదర్శిగా పంతంగి నర్సింహాచారి, సహాయ కార్యదర్శిగా చిట్టిపోలు జనమే జయ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

పేదలకు అండగా ఎర్ర జెండా

చిట్యాల: పేద ప్రజలకు అండగా ఎర్ర జెండా ఎల్లప్పుడు పోరాటాలు చేస్తుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొసనపు లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, కత్తుల లింగస్వామి, కక్కిరేణి నర్సింహ, పంతంగి నర్సింహాచారి, ఆవుల ముత్యాలు, కత్తుల యాదయ్య, చిట్టిపోలు జనమే జయ, ఆవుల యాదగిరి, మారయ్య, స్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ ఉపాధ్యాయులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న రాజాపేటతండాకు చెందిన నైట్ వాచ్‌మెన్ సబావత్ శంకర్ భార్య సోని అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు శుక్రవారం శంకర్‌ను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహేశ్వరం వెంకటేశ్వర్లు, అభిలాష్, ఆంజనేయులు, కొండలు ఉన్నారు.

చిట్యాల - ఉరుమడ్ల రైల్వే క్రాసింగ్ మూసివేత

చిట్యాల: మున్సిపల్ కేంద్రం నుంచి ఉరుమడ్ల గ్రామానికి వెళ్లే దారిలోని రైల్వే క్రాసింగ్ రోడ్డును ఈ నెల 5 నుంచి 7వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల-రామన్నపేట మధ్యలో రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు చేపట్టనుండడంతో రైల్వే క్రాసింగ్‌ను మూడు రోజులు పాటు మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాల ద్వారా చిట్యాల నుంచి ఉరుమడ్ల, నేరడ, తాళ్ళవెల్లెంల, ఎలికట్టె గ్రామాల ప్రజలు వెళ్లాలని అధికారులు సూచించారు.

నేడు వేప మొద్దుల వేలం

కేతేపల్లి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేతేపల్లి జెడ్పీ పాఠశాల, గ్రంథాలయ ఆవరణలో కూలిపోయిన వేప చెట్ల మొద్దులను విక్రయించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ నెల 5న వేలం నిర్వహిస్తున్నామని పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీ పాఠశాల ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వారు ముందుగా రూ.1000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

మర్రిగూడ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు మెగావత్ చందునాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలకు ఇళ్లు అందించడంతోపాటు రూ.2లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సర్టిఫికెట్ల పంపిణీ

కట్టంగూర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రామ మంచి నీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం, నార్కట్‌పల్లి, కట్టంగూర్ మండలాల వాటర్ మెన్‌లకు మిషన్ భగీరథ ఈఈ గ్రిడ్ నల్లగొండ వంశీ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచినీరు సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఈ ఎంబీ ఇంట్రా, నకిరేకల్ అధికారి నర్సింహ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతి

కట్టంగూర్: మండలంలోని దుగినవెల్లి గ్రామ మొదటివార్డులో సీసీ రోడ్డుపై అక్రమంగా నిర్మించిన గోడ తొలగించాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు మాట్లాడుతూ దుగినవెల్లి గ్రామ మొదటి వార్డులో జెల్లా స్వామి ఇంటి నుంచి బొడ్రాయి బజారు వరకు గల సీసీ రోడ్డుపై గాజనబోయిన లక్ష్మమ్మ తన ఇంటి ప్రహరీ అక్రమంగా నిర్మించిందని తెలిపారు. కార్యక్రమంలో జి నర్సింహ, లక్ష్మి, దశరథ, లింగమ్మ, వీరస్వామి, శైలజ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఏఈ కార్యాలయం

- కూలే దశలో భవనం పైకప్పు
- మరమ్మతులు చేసినా ప్రయోజనం ఉండదంటున్న అధికారులు
- నూతన భవనం నిర్మించాలని ఉన్నతాధికారులకు వినతి


కేతేపల్లిలో శిథిలావస్థకు చేరిన మూసీ ఏఈ కార్యాలయ భవనం


కార్యాలయ ఆవరణలో ఇలా..

కేతేపల్లి: మండలకేంద్రంలోని మూసీ ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వ ఏఈ కార్యాలయం(గ్యాంగ్ క్వార్టర్స్) శిథిలావస్థకు చేరుకుంది. ఏళ్ల తరబడి భవన నిర్వహణ గాలికొదిలేయటంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది.1963లో మూసీ ప్రాజెక్టు నిర్మించిన సమయంలో కుడి ప్రధాన కాల్వ నిర్వహణను పర్యవేక్షించే అధికారులు, సిబ్బంది కోసం కేతేపల్లిలో జాతీయ రహదారి వెంట దాదాపు ఎకరా విస్తీర్ణం ఉన్న ప్రదేశంలో ఏఈ కార్యాలయ భవనం నిర్మించారు. ఈ ఆవరణలోనే సిబ్బంది కుటుంబాలతో నివాసం ఉండేందుకు క్వార్టర్లు సైతం నిర్మించారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు తిరుగు ప్రయాణంలో ఈ కార్యాలయంలోనే కాసేపు విశ్రాంతి తీసుకునే వారు. కుడి కాల్వ నిర్వహణకు సంబంధించిన సమీక్షలు, ఆయకట్టుకు నీటి విడుదల షెడ్యూలు రూపొందించేందుకు రైతులతో సమావేశాలు అధికారులు ఇక్కడే నిర్వహించే వారు. కుడి కాల్వ ఏఈతో పాటు, సిబ్బందితో కార్యాలయం నిత్యం కళకళలాడేది.

నిధుల కొరతతో..

కాలక్రమంలో నిధుల కొరత, నిర్వహణ లోపంతో మూసీ ఏఈ కార్యాలయ భవనంలో పాటు, పరిసర ప్రాంతాలు అందాలను కోల్పోయాయి. ఏఈ కార్యాలయం భవనం పైకప్పు శిథిలావస్థకు చేరి కూలే దశలో ఉంది. కార్యాలయంలోని దర్వాజలు, తలుపులు, కిటికీలు చెదలు పట్టి ఊడిపోయే స్థితికి చేరుకున్నాయి. దీంతోపాటు సిబ్బంది పదవీ విరమణలే తప్ప కొత్తగా నియామకాలు లేకపోవడంతో సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్స్ నిరుపయోయంగా మారి శిథిలావస్థకు చేరాయి. కార్యాలయ భవనం, సిబ్బంది క్వార్టర్స్ శిథిలావస్థకు చేరడంతో అధికారులు ఇక్కడకు రావడం పూర్తిగా మానేశారు. కుడి కాల్వకు సంబంధించిన సమీక్షలు సూర్యాపేటలోని మూసీ డీఈ కార్యాలయంలో, మూసీ ప్రాజెక్టు వద్దనే నిర్వహిస్తున్నారు.

కన్నెత్తి చూసే వారు లేక..

గత పదేళ్ల నుంచి ఈ భవనం వైపు కన్నెత్తి చూసేవారే లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. సమీపంలోనే పోలీస్‌స్టేషన్ ఉండడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలు కేసుల్లో ఇక్కడకు వచ్చే బాధితుల పంచాయతీలను ఇక్కడే నిర్వహిస్తున్నారు. ప్రహరీ ధ్వంసమై పశువులు, గొర్రెలు ఆవరణలో ఇష్టారాజ్యంగా తిరుగుతుండడంతో పచ్చదనం కోల్పోయింది. ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జాతీయ రహదారి వెంట ఉన్న మూసీ ఏఈ కార్యాలయ భవన మరమ్మతులకు నిధులు మంజూరుచేసి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజాప్రతినిధులు, రైతులు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి



రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన మూసీ కుడి కాల్వ ఏఈ కార్యాలయ భవన నిర్వహణను పాలకులు పట్టించుకోవడం లేదు. కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో అధికారులను కలిసేందుకు రైతులకు ఇబ్బందిగా మారింది. ఏచిన్న సమాచారం తెలుసుకోవాలన్నా సూర్యాపేట పట్టణానికి వెళ్లాల్సి వస్తోంది. భవనం మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

– కోట లింగయ్య, రైతు సంఘం నాయకుడు, కేతేపల్లి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

నిర్వహణ లేకపోవడంతో మూసీ ఏఈ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. భవనానికి మరమ్మతులు చేపట్టినా ఎలాంటి ప్రయోజనం ఉండదు. పాత భవనాన్ని పూర్తిగా తొలగించి కొత్తది నిర్మించాల్సి ఉంది. ఈవిషయాన్ని గతంలో మూసీ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ఐబీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటాం.

– చంద్రశేఖర్‌రెడ్డి, మూసీ డీఈ

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయండి


మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

కేతేపల్లి: వానాకాలం వరి కోతలు ప్రారంభమైనందున గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బందిని ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై శుక్రవారం కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పీఏసీఎస్, ఐకేపీ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లకు మండలంలో 12 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సీజన్‌లో దొడ్డు రకం ధాన్యం 4.40 లక్షల క్వింటాళ్లు, సన్నాలు 50వేల క్వింటాళ్ల కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏఓ పురుషోత్తం, ఎంపీఓ నాగలక్ష్మి, పీఏసీఎస్ సీఈఓ వి.నర్సయ్య, ఐకేపీ ఏపీఎం బి.యాదమ్మ, ఏఈఓలు బాలరాజు, నాగరాజు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసుల సమస్యలు పరిష్కరించాలి


రిటైర్డు పోలీసుల నూతన కమిటీ సభ్యులు

నల్లగొండ క్రైం : పదవీ విరమణ పొందిన పోలీసు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ పోలీస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, బెటాలియన్ ఆర్ఐ జి.లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం నల్లగొండలోని పోలీస్ ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన పోలీసు ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని జిల్లాల్లో పదవీ విరమణ పొందిన పోలీసు ఉద్యోగులతో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీకి జిల్లా పోలీసుల సంక్షేమ సంఘం నాయకులు జయరాజు, సోమయ్య మద్దతు ప్రకటించారు.

నూతన కమిటీ ఇలా..

జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ.హసన్ అలీ, కోశాధికారిగా భూపాల్‌రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులుగా నజీరుద్దీన్, డేవిడ్, నారాయణరెడ్డి, గోపాల్, అడ్వయిజర్లుగా జనార్దన్, మహమూద్ అలీ, అమర్‌సింగ్, ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం, సాదత్ అలీ, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్, జంగయ్య, కార్యదర్శులుగా గఫార్, సోమిరెడ్డి, యూసుఫ్, లక్ష్మీనారాయణ, సమన్వయ కర్తలుగా రాజు, వెంకటయ్య, శంకర్, సైదులు, సంజీవరెడ్డి, లింగానాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రభాకర్, యూసుఫ్‌ను ఎన్నుకున్నారు.

రెండో రోజు కొనసాగిన డిజిటల్ సర్వే


సర్వే చేస్తున్న అధికారులు

మునుగోడు: మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం రెండో రోజు అధికారులు ఇంటింటి డిజిటల్ సర్వే చేపట్టారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు రెండు టీమ్‌లుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడంతోపాటు వారి గ్రూపు ఫొటోలు తీసుకున్నారు. సర్వేను చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఎలాంటి తప్పులకు తావు లేకుండా సర్వే చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపీడీఓ పూజ, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నరేష్, మండల పంచాయతీ అధికారి స్వరూపరాణి, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి


మాట్లాడుతున్న వీరారెడ్డి

నల్లగొండ టౌన్: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్‌లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని లేకపోతే ఈ నెల 20వ తేదీ తరువాత నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం మాట్లాడుతూ అగ్రిమెంట్ 2024 మార్చి 31 తో ముగిసినప్పటికీ యజమానుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పలుమార్లు నోటీసు ఇచ్చి తప్పని పరిస్థితుల్లో సమ్మె చేయడానికి నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, గంజి నాగరాజు, సలివోజు సైదాచారి, పెండెం రాములు, పసునూరి యోగానందం, పెండెం బుచ్చిరాములు, చిట్టిపోలు వెంకటేశం, సూరపల్లి భద్రయ్య, దేవులపల్లి గిరిబాబు, రమేష్, నిమ్మనకోటి సైదులు, జాని, భిక్షపతి, చంద్రయ్య పాల్గొన్నారు.

పుల్లెంల గ్రామాన్ని సందర్శించిన అధికారులు

చండూరు : మండలంలోని పుల్లెంల గ్రామ ఎస్సీ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డగోని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే.. నీటి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. దీంతో మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఏఈ రామచంద్రయ్య శుక్రవారం ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రతిరోజు మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తామని కాలనీ వాసులకు తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వడ్డగోని చంద్రశేఖర్, సీతా యాదయ్య, ప్రభువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న శేషిలేటి వాగు


రాందాస్‌తండా వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న శేషిలేటి వాగు

నాంపల్లి : మండలంలో శుక్రవారం సాయంత్రం రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో మండలంలోని రాందాస్‌తండా వద్ద ఉన్న శేషిలేటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నాంపల్లి నుంచి చండూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ఉధృతంగా పారుతుండడంతో ఆ రోడ్డు వెంట ప్రయాణించవద్దని గ్రామస్తులు వాగు వద్ద కాపలా ఉండి చెబుతున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో కూడా వాగు ఉధృతంగా పారుతోందని ప్రజలు, వాహనదారులు ఆ రోడ్డు వైపు రావొద్దని సమాచారం పంపిస్తున్నారు.

ఆక్రమణదారులకు నోటీసులు అందజేత

మునుగోడు: రోడ్డును కబ్జా చేసి అక్రమ కట్టడాలు కట్టినవారు ఆ స్థలాన్ని స్వచ్ఛందంగా వదిలేయాలని మునుగోడు గ్రామ పంచాయతీ అధికారులు శుక్రవారం ఆక్రమణదారులకు నోటీసులు అందించారు. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న మునుగోడు-నల్లగొండ రోడ్డు, చండూరు-మునుగోడు రోడ్లను నాలుగు వరుసల రోడ్డుగా విస్తరించడంతోపాటు సెంట్రల్ లైటింగ్, రోడ్డుకు ఇరువైపులా మురికి కాల్వలు, ఫుట్‌పాత్‌ల ఏర్పాటుకు అవసరమైన నిధులను రోడ్లు, భవనాల శాఖ నుంచి రూ.24 కోట్లను ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంజూరు చేయించారు. ఆ పనులకు నెల రోజుల క్రితం శంకుస్థాపన కూడా చేశారు. అయితే రోడ్డు స్థలం కబ్జాకు గురికావడంతో అధికారులు మార్కింగ్ చేశారు. 184 మంది దుకాణాల యజమానులకు నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లో స్వచ్ఛందంగా అక్రమ కట్టడాలను కూల్చివేయాలని, లేకుంటే తామే కూల్చివేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు.

9న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నిరసన

నల్లగొండ టౌన్: ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాల భర్తీ చేయడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ తెలిపారు. నల్లగొండలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 9న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి జరిగే నిరసన ర్యాలీలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, ఆయా సంఘాల నాయకులు బోడ సునీల్, ఆడెపు నాగార్జున, మచ్చ ఏడుకొండలు, కొమిరే స్వామి, ఇరిగి శ్రీశైలం, కందుల మోహన్, మామిడి సైదులు, మడుపు శ్రీను, దుబ్బ సత్యనారాయణ, సంద్ర నాగరాజు, బొజ్జ చిన్న, ఏర్పుల వెంకటయ్య, కురుపాటి కమలమ్మ, స్వప్న, పెరిక శ్రీనివాసులు, హరి, బొజ్జ దేవయ్య, తరి ఏడుకొండలు, మాసారం వెంకన్న, జలంధర్, బొజ్జ నవీన్, బకరం లింగస్వామి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ దేవిగా కనకదుర్గమ్మ


రామగిరి (నల్లగొండ): రామకోటి ఆలయంలో కుంకుమ పూజ


రామగిరి (నల్లగొండ): శ్రీనగర్ కాలనీలో పూజలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో..


కేతేపల్లి : భీమారంలో అమ్మవారికి చీరలు సమర్పిస్తున్న మాజీ సర్పంచ్ బడుగుల కవిత - నరేందర్ దంపతులు

రామగిరి (నల్లగొండ) : పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవికి శుక్రవారం అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అభిషేక దాత కోతి దుర్గారెడ్డి, అన్నదాత పగిడి మహేష్ అరుణ, గోగుల గణేశ్, నిమ్మనగోటి శ్యామ్‌కుమార్, విష్ణు, మల్లేష్, ప్రసాద్, శ్రీకాంత్, మిట్టు, మోహన్, అనిల్, శ్రవణ్, అరుణ్, భువన్, చిన్ను, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, హరి పాల్గొన్నారు.

దుర్గాదేవికి కుంకుమ పూజ

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బీట్ మార్కెట్ రామకోటి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న మహిళలకు డ్రా ద్వారా నలుగురిని ఎంపిక చేసి వారికి అమ్మవారి అలంకరణ చీరలు బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ గౌరవ సభ్యులు అర్రూరు సత్యనారాయణ, రేపాల భద్రాద్రి, బండారు వెంకటేశ్వర్లు, గుడిపాటి సత్యనారాయణ, మిట్టపల్లి రాజేంద్రకుమార్, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

చిట్యాల: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో దుర్గామాత శుక్రవారం భక్తులకు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో మహిళా భక్తులు కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆలయ డైరెక్టర్లు బుద్ద విమల, గంజి వెంకటేశం, రుద్రారం లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్‌కుమార్, సహాయ అర్చకులు గోవింద్ మిశ్రా, శుభమ్ మిశ్రా పాల్గొన్నారు.

అమ్మవారికి పసుపు కుంకుమ, చీరల సమర్పణ

కేతేపల్లి : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ బడుగుల కవిత-నరేందర్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవాలకు సరిపడా పసుపు, కుంకుమ, చీరలను ఉత్సవ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు నందిగామ అరవిందశర్మ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు అర్పిత, జిల్లాల వెంకటేశ్వర్లు, యాదగిరి, అరుణ, జిల్లాల వెంకటేశ్వర్లు, నారాయణ, మల్లికార్జున్, నాగరాజు, మధు, వెంకటేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయండి


పిలాయిపల్లి కాల్వను పరిశీలిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం

చిట్యాల: హైదరాబాద్‌లోని నాగోల్‌లో శనివారం నిర్వహించనున్న మూసీ పరివాహక ప్రాంత రైతుల సదస్సును విజయవంతం చేయాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం కోరారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో మూసీ కాల్వల ద్వారా ప్రవహిస్తున్న పిలాయిపల్లి కాల్వలోని నీటిని శుక్రవారం పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూసీ కాల్వల శుద్ధీకరణకు మూసీ పరీవాహక రైతులు, ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిశాటి మాధవరెడ్డి, వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, అంతటి నర్సింహగౌడ్, తెలుస్సూరి సైదులు, రాచమల్ల జానయ్య, శివ పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామికి జలాభిషేకం


నీటి బిందెలను తీసుకెళ్తున్న గౌడ కులస్తులు

కట్టంగూర్ : గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వరస్వామి-సురమాంబాదేవి కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం కంఠమహేశ్వరస్వామి, రేణుకా ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవతలకు గౌడ కులస్తులు జలాభిషేకం చేశారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు కొంపెల్లి యాదయ్య, ఎర్కల సైదులు, మద్దెల గణేశ్, అంతటి గణేశ్ తదితరులున్నారు.

ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ : సోమాజిగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో జర్నలిస్టు చిలుక ప్రవీణ్‌ను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై హాస్పిటల్ సిబ్బంది ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధ్యులైన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

వర్షానికి దెబ్బతిన్న పత్తిచేలు

మర్రిగూడ : మండల వ్యాప్తంగా రెండు రోజులుగా మోస్తరుకు మించిన వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటోంది. వర్షానికి చేతికందిన పత్తి, వరి చేలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

తిప్పర్తి: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని నూకలవారిగూడెంలో డి- 40 కాల్వ నుంచి కోమటికుంట, కరణాల కుంటలకు నీరు రావడానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ శుక్రవారం తన సొంత ఖర్చులతో కాల్వ పూడికతీత పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, ప్రశాంత్, కె. రమేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కుల రహిత సమాజానికి కృషి చేయాలి

చిట్యాల: కుల రహిత సమాజం కోసం యువత కృషి చేయాలని కేవీపీఎస్(కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి)జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ అన్నారు. చిట్యాలలో శుక్రవారం నిర్వహించిన కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు కేవీపీఎస్ జెండాను ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డు బాబురావు ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బోడ శ్రీను, అవిరెండి ప్రశాంత్, ఐతరాజు యాదయ్య, జిట్ట యల్లేష్, లడే రాములు, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.